125) దేసాక్షి / తోడి

ప॥ నమ్మలేము కానలేము నరులాల మనమింతే । సమ్మతించి యేలేవాడు సర్వేశ్వరుడే సుండీ ॥

చ॥ కంటికి గంటిరెప్ప కాచుకవుండినయట్టు । వొంటి దేహమెల్లాజేవొడ్డుకొన్నట్టు ।
అంటుక దేహి నేపొద్దు అంతరాత్మయై వుండీ । జంటయై కాచుకున్నాడు సర్వేశ్వరుడే సుండీ ॥

చ॥ చీకటి నోటికి గడి చేయే కొంటవచ్చినట్టు । ఆకటికి గుక్కిళ్ళు ఆసయినట్టు ।
వీకల జంతువులకు వెలుపల లోనలనుండి । సాకుచున్నాడిదివో సర్వేశ్వరుడే సుండీ ॥

చ॥ తమదేహ మెంతైనా తానే యింపయి మోచినట్టు । తెమలి ప్రాణ మిన్నిటా దీపయినట్టు ।
అమరినభోగమోక్షా లడిగినవారి కిచ్చీ । సముడు శ్రీవేంకటాద్రి సర్వేశ్వరుడే సుండీ ॥